విద్యుత్ మీటర్లు లేని నిరుపేదలకు విద్యుత్ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) సువర్ణ అవకాశం కల్పిస్తోంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు జీఎస్టీతో కలిపి రూ.937లకే గృహాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు నిర్ణయిం చారు. ఈ నేపథ్యంలో ఈనెల 1వ తేదీ నుంచి విద్యుత్ సిబ్బంది గ్రామాల్లో తిరిగి ఇళ్లకు మీటరు లేని నిరుపేదలను గుర్తించి దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు.




తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
మంగళవారం 10-9-2024 పేజీలు : 8




# పేదల ఇంట్లో విద్యుత్ వెలుగులు

- ◆తక్కువ ధరకే విద్యుత్ మీటరు ◆నిరుపేదలకు సువర్ణావకాశం ◆గృహజ్యోతి ఫలాలు అందించేందుకు కసరత్తు
- ◆బీపీఎల్ కుటుంబాలకు ఇచ్చేలా కార్యాచరణ ◆ దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లోనే మీటరు ఏర్పాటు ◆ఈ నెల 15 వరకు దరఖాస్తులకు అవకాశం

# గంగమ్మ ఒడికి గణనాథులు

## - కృష్ణా, తుంగభద్ర నదుల వద్ద ప్రారంభమైన నిమజ్జనం

గద్వాల టౌన్/ అయిజ/ సెప్టెంబరు 9 : ఉత్సవకమిటీలు, యూత్ కమిటీల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కొలువుదీరిన గణపయ్యలు సోమవారం గంగమ్మ ఒడికి చేరాయి. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సోమవారం విగ్రహాలను నిమజ్జనానికి పట్టణ సమీపంలోని కృష్ణానదికి తరలించారు. ఈ సందర్భంగా తెలుగుపేట మండపం వద్ద నిర్వహించిన పూజల్లో కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్ పాల్గొన్నారు. రాధాకృష్ణ కాలనీలో కొలువుదీరిన గణపతికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ టపాల కృష్ణవేణి, రామాంజనేయులు దంపతులు, నాయకులు రవి ఎగ్బోటే, దేవదాసు నాయుడు పూజలు చేశారు. పద్మావతి అపార్ట్‌మెంట్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం నిమజ్జనానికి తరలుతున్న సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో మహిళల కోలాట నృత్యం అందరినీ ఆకట్టుకున్నది.అయిజలో కొలువు దీరిన గణనాథులు సోమవారం సాయంత్రం నిమజ్జనానికి తరిలారు.



ఈ సందర్భంగా పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆర్డీఎస్ ప్రధాన కాలువలో, తుంగభద్రానదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఉండవల్లి మండలంలోని తక్కశిల, కంచుపాడు, వీఆర్ కాలనీలో కొలువైన గణనాథులను నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర భజనలు, చిన్నారుల కేరింతలు, యువకుల నృత్యాలతో ఉత్సాహంగా కొనసాగింది. అనంతరం కృష్ణ, తుంగభద్ర నదుల్లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. జిల్లాలోని పలు పట్టణాలు, గ్రామాల నుంచి తరలివచ్చిన గణపతి విగ్రహాలను ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి క్షేత్రం సమీపంలోని కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. మానవపాడు మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులు తయారు చేసి, ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి పెద్దవాగులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి గోమతి, కృష్ణవేణి పాల్గొన్నారు.

# మంత్రి శ్రీనివాసరెడ్డి మామొర ఆలకించండి మహాప్రభో

## సిపిఐ నేత మారిశెట్టి వెంకటేశ్వరరావు



అక్షర విజేత నేలకొండపల్లి : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ కాలనీలో సిమెంట్ రోడ్డు లేక పోవడం వలన కాలనీ లోని పిల్లలు, వృద్దులు, మహిళలు రోడ్డు మీద నడవలేని స్థితిలో ఉందని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. రోడ్డు వరినాట్లు పెట్టటానికి గొర్రు తోలి సిద్దంగా ఉన్నట్లు తయారు అయిందని అన్నారు. మా కాలనికి రోడ్డు కావాలని గతంలో మంత్రి కి మెమోరాండం కూడా ఇచ్చియున్నాము. కనీసం మోటార్ సైకిల్ కూడా నడవడం లేదని అన్నారు. మండల అధికారులు, మంత్రి కలుగజేసుకుని మాకు సిమెంట్ రోడ్డు మంజూరు చేయించగలరని కోరుతున్నాము. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకుమాని మల్లికార్జున్, బిసి నాయకులు గుడిమెట్ల శ్రీనువాసరావు, బడుగు మాధవరావు, ఈడబోయిన వెంకన్న, దొండా వెంకన్న, గుగులోతు స్వామినాయక్, భూక్యా బాలాజి, మహిళలు మారిశెట్టి విజయదుర్గ, రమణమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాయ్ స్కూల్‌లో నీరు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలు

## పట్టించుకోని అధికార యంత్రం



అక్షర విజేత అయిజ: అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ జూనియర్ గర్ల్స్ కాలేజ్ పరిస్థితి అధ్వానంగా మారిపోయింది అక్కడున్న బాలికలు చెప్పిన విధానాన్ని బట్టి చూస్తే వసతి సరిగా లేక మోటర్ కాలిపోయి వారం రోజులు కావస్తున్న వాటర్ లేక చాలా ఇబ్బందిగా ఉంది స్నానానికి గుడ్డలు ఉతకడానికి తీవ్ర ఇబ్బందిగా ఉందని విద్యార్థులు వాపోయారు మేడం వాళ్ళని అడిగితే మోటర్ కాలిపోయింది మేమేం చేయాలి అక్కడున్న బోర్ వాటర్ తెచ్చుకొని స్నానాలు చేయండి గుడ్డలు ఉతకండి అని సమాధానం చెప్పుకొస్తున్నారు మేమేమి చేయలి బోర్ నుంచి వాటర్ రాక మా హాస్టల్ వరకు మొత్తం స్టూడెంట్ క్యూలో నిలబడి చేతుల మీదుగా బకెట్లలో నీళ్ల తీసుకొని వెళ్ళిపోయే పరిస్థితి మాకు వచ్చింది ఎవరైనా వచ్చి రోజు అడిగితే ఈరోజే కాలిపోయింది అని చెప్పండి అంటున్నారు అక్కడున్న మేడం వాళ్ళ మీద మా పరిస్థితి ఇది ఒక్కసారి వెంటనే కలెక్టర్ చొరవ తీసుకుని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థులు వేడుకుంటున్నారు..

# పేదల పొట్ట కొడుతున్న రేవంత్ రెడ్డి సర్కార్

హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - ముఖ్యమంత్రి సోదరుడికి ఒక న్యాయం! పేదోడికి మరో న్యాయమా

రామోజీ ఫిలిం సిటీ లోని అక్రమ నిర్మాణాల్ని కూల్చే దమ్ము రేవంత్ రెడ్డికి ఉన్నదా - బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



అక్షర విజేత , మరికల్: హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ పేదల పొట్ట కొడుతుందని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైడ్రా పేరుతో సొంత సోదరుడికి నోటీసులిచ్చి, పేదలకు మాత్రం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూలుస్తున్నారని మండిపడ్డారు. సొంత సోదరుడికి ఒక న్యాయం, పేదోడికి మరో న్యాయమా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే రెండు వేల ఎకరాల్లో నిర్మించిన రామోజీ ఫిలిం సిటీలోని అక్రమ కట్టడాలను కూల్చాలన్నారు. పేదల ఉసురులో రేవంత్ సర్కార్ కొట్టుకుపోవడం ఖాయమని, తక్షణమే పేదల ఇండ్ల అక్రమ కూల్చివేతలు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నర్సిములు, అజయ్ కుమార్, మీడియా ఇంచార్జ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంవత్సరం ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ సలహా

## సూచన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్



అక్షర విజేత గద్వాల్ టౌన్: గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్‌ఢిల్లీ నుండి వచ్చన 16వ ఆర్థిక సంవత్సరం ఫైనాన్స్ చైర్మన్ డి ఆర్ అరవింద్ పంగరియా అధర్వంలో ఎం.ఏ యూ.డి. దానాకిశోర్, ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణ హైదరాబాద్ ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంవత్సరం అండ్ ప్లానింగ్ సలహా సూచనల కొరకు పట్టణ స్థానిక సంస్థల 15 మంది గౌరవ ప్రజా ప్రతినిధులతో మీటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అందులోభాగంగా ఈ కార్యక్రమానికి 5 మంది మేయర్స్ 9 మున్సిపల్ చైర్మన్ తో పాటు గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



అక్షర విజేత వడ్డేపల్లి: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని పైపాడు గ్రామానికి చెందిన కురువ వెంకటేశ్వర్లు(50) పైపాడు గ్రామ శివారులోని రాధాస్వామి ఆశ్రమంలో సేవాకార్మికుడిగా జీవనం సాగించేవాడు. ఆదివారం ఆశ్రమంలో కలుపుగడ్డి తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం అలంపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



అక్షర విజేత అయిజ: అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని ఉత్తనూర్ గ్రామానికి చెందిన వెంకన్నకు 37,500 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారునికి అందజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# అలంపూర్ మార్కెట్ కమిటీకి అమ్మవారి ఆశీర్వాదం



అక్షర విజేత అయిజ: అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల్ జిల్లా అమ్మవారిని దర్శించుకున్న అలంపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంపత్ కుమార్ సారథ్యంలో ఏర్పాటైన నూతన అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప మరియు వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ మరియు మిగతా మార్కెట్ కమిటీ సభ్యులు జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం పొందారు అలంపూర్ మార్కెట్ కమిటీ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని సంపత్ కుమార్ మాటకు కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ సభ్యులు తెలిపారు.

# మృతుడు జర్నలిస్టు కుటుంబ సభ్యులను పరామర్శించిన.



అక్షర విజేత గద్వాల్ టౌన్: జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జీ సరితమ్మ. గద్వాల పట్టణంలోని గంజిపేట్ కు చెందిన యువ జర్నలిస్టు సుగందర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మృతదేహాన్నికి పూలమాలలు వేసి, శ్రద్ధంజలి ఘటించారు.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## మైనర్ బాలికలపై లైంగిక దాడి చేసిన యువకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఐజి చౌహాన్ కు పిర్యాదు



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జీ సరితమ్మజోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల మండలానికి చెందిన ఇద్దరు బాలికలు పట్టణంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని లను మాయ మాటలు చెప్పి ద్విచక్ర వాహనాలపై బాలికలను తీసుకొని పోయి లైంగిక వేధింపులకు గురి చేసిన యువకులను కఠినంగా శిక్షించాలని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ తెలంగాణ రాష్ట్ర డిఐజి ఎల్.ఎస్.చౌహాన్, జిల్లా కలెక్టర్ సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు లకు పిర్యాదు చేశారు.ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా చూసేందుకు పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని,పాఠశాలతో పాటు ఆయా విద్యాసంస్థల దగ్గర పోలిసు నిఘా ఉంచాలని, అవసరమైతే ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసి, నిత్యకృత్యంగా మానిటరింగ్ చేయాలని ఆమె కోరారు.బాధిత కుటుంబాలకు అండగా నిలబడ్డాలని,ఇందులో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా ఎంతటి వారైన ఉపేక్షించారాదని సరితమ్మ విన్నవించారు.

## గద్వాల నియోజకవర్గంలో అభివృద్ధికి నోచుకోని రహదారులు



**అక్షర విజేత మల్దకల్:** బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బందారి ఎస్ రాజు మల్దకల్ మండలం కేంద్రం బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ రాజు మాట్లాడుతూ అయిజ నుండి గద్వాల్ కి వెళ్లే ప్రధాన రహదారి గుంతలు మాయంగా ఉండటం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు,భారీ వర్షాల కారణంగా రోడ్లు చాలావరకు పాడైపోయినాయి,స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని రోడ్లు వేయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం ప్రజా ప్రతినిధులు రోడ్డుపై ప్రయాణం చేస్తున్నారు గాని చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు అందుకని ఈరోజు బీఎస్పీ నాయకులు ఆ ప్రాంతాలను పరిశీలించి ఈ రోడ్డును వెంటనే పనులు ప్రారంభించి ,రోడ్డును తొందరగా వేయాలని డిమాండ్ చేశారు.ఎన్నో ఏండ్లుగా పాలకులు మా వలన ఓట్లు వేయించు కుంటూ గెలుస్తూ పట్టించుకోవడం లేదు రోడ్లు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పాలకులు సోయలేదు.ఈ రోడ్డును వెంటనే పనులు చేపట్టకపోతే బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.వెంటనే పాలకులు దిగివచ్చి రోడ్లను పరిశీలించి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మల్దకల్ మండలం అధ్యక్షులు ఉలిగడ్డల గోవింద్ ప్రధాన కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# చక్రపాణిని అరెస్టు సస్పెండ్ చేయాలి



**అక్షర విజేత కృష్ణ:** గత నెల 18వ తేదీన ముడుమాల్ గ్రామ దేవాలయంలో దళితులను పెళ్లి చేసుకోకుండా గుడికి తలుపులు వేసి అంటరానితనాన్ని పాటించిన చక్రపాణి పై చర్యలు తీసుకోవాలని మూడుమాల్ దళిత న్యాయ పోరాట కమిటీ దాదాపు 20 రోజుల నుండి అనేకరకాలైన ఆందోళన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. చక్రపాణి ఏకకాలంలో ప్రభుత్వము నుండి మూడు వేతనాలను పొందుతున్న విషయాలను, దళితుల పట్ల వివక్ష అంటరానితనాన్ని కొనసాగించిన అంశాలను తెలియజేస్తూచర్యలకై వివిధ రూపాలలో అధికారులకులేఖలు పంపడం జరిగింది. అయినా ప్రభుత్వం ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దానితో ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. అందులో భాగంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఈరోజుకు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలను ప్రారంభిస్తూ కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్ గారు ప్రసంగించారు. చక్రపాణి పై చర్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నదని వారు ఆరోపించారు. దీనితో చక్రపాణి గ్రామస్తులతో దళితులు రాజీకి కావాలని ఒత్తిడులను రాయబారాలను పంపుతున్నాడు. మరోవైపు చక్రపాణిని కాపాడడానికి హిందుత్వం పేరున పూజారి వర్గం చక్రపాణితో క్షమాపణ చెప్పించి వాట్సప్ లో పెట్టడం జరుగుతున్నది. గుడి కట్టిన దళితులను గుడిలోకి రానివ్వకుండా గుడి బయటనే పాదాలను ఉంచి దళితులు గుడి బయటనే మొక్కాలని మనువాదం అంటరానితనాన్ని సమాజంలో కొనసాగించింది. మనువాదాన్ని జీర్ణించుకున్న హిందూ బ్రాహ్మణ పూజారి వర్గం కనీసం మూడు మాల్ గ్రామ దళితవాడకు గాని బాధకుగురైన దళితుని కుటుంబాన్ని గాని దళితున్ని గాని కలిసి క్షమాపణలు చెప్పించే కార్యక్రమాన్ని చేయలేదు. చక్రపాణి గుడి బయట పెళ్లి చేసుకోవాలని దళితులను శాసించినట్లుగానే దళితుల దగ్గరకు మేము రావడం కుదరదు వాట్సాప్ లోనే క్షమాపణలు చెప్పించాం. కార్యక్రమాలను ఆపివేయండి అనే తరహాలో హిందుత్వం పేరున పూజారి బ్రాహ్మణ సమూహం తెలపడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. క్షమాపణ చెప్పించడంలో కూడా పూజారి వర్గం హైటెక్ అంటరానితనాన్ని పాటిస్తున్నదని వారు ఆరోపించారు.దేశంలో ఎవరైనా ప్రభుత్వం నుండి ఒకే వేతనాన్ని తీసుకుంటుంటారు. కానీ బ్రాహ్మణ పూజారి వర్గం రెండు మూడు వేతనాలను తీసుకుంటూ ఉండడాన్ని వారు తీవ్రంగా దుయ్యబట్టారు. చక్రపాణి నిర్వాకం వల్ల పేద బ్రాహ్మణులు రెండు వేతనాలను కోల్పోయారని అటువంటి చక్రపానికి హిందూ మతం పేరున బ్రాహ్మణ వర్గం మద్దతు తెలపడం అంటే అది పూర్తిగా వ్యాపార, పెట్టుబడిదారీ బ్రాహ్మణులకు మద్దతు తెలపడమే అనే విషయాన్ని పేద బ్రాహ్మణులు గ్రహించాలని వారు పేద బ్రాహ్మణులకు విజ్ఞప్తి చేశారు. చక్రపాణి లాంటి వారి ద్వారా నిరుపేద బ్రాహ్మణ పూజారులు అనేక నిందలకు గురి కావలసి వస్తున్నదని వారు వివరించారు. చక్రపాణి పై చర్యలు జరగాలని డిమాండ్ చేస్తూ పేద బ్రాహ్మణులంతా పీడిత కులాల ప్రజలతో కలిసి రావాలని,ఉద్యమంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా చక్రపాణి అని అరెస్ట్ చేయాలని, సస్పెండ్ చేసి ఆయన విధానాలపై నిర్వాకంపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేయవలసి ఉంటుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జీర్గల నాగేష్, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్అధ్యక్షులు పృథ్వీరాజ్, కే ఎన్ పి ఎస్ కార్యవర్గ సభ్యులు మారెప్ప,ఉప్పర్ పల్లి అంబేద్కర్ సంగం అధ్యక్షులు బాలకిష్టయ్య, తల్వార్ నరేష్, బుడ్డప్ప, ఎం మహాదేవ్, పి మహాదేవ్, అంజి, నాగప్ప, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సమ్మయ్య సేవలు మరువలేనివి

**- జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ - జర్నలిస్టు సమ్మయ్యకు ఘన నివాళి**

**- సమ్మయ్య కుటుంబ సభ్యులకు టియూడబ్ల్యూజే (టిజెఎఫ్) ఆర్థికసాయం**






**అక్షర విజేత ఖమ్మం:-** సీనియర్ జర్నలిస్ట్ వార్త ఖమ్మం కార్పొరేషన్ రిపోర్టర్ అబ్బుగాని సమ్మయ్య (48) సేవలు మరువలేనివని, ఆయన మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పేర్కొన్నారు. అనారోగ్య సమస్యతో సమ్మయ్య అకాల మరణం బాధాకరం. విషయం తెలుసుకున్న యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో ముస్తఫా నగర్ లో ఉన్న సమ్మయ్య నివాస గృహానికి వెళ్లి సమ్మయ్య భౌతికకాయంపై పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య కుటుంబ సభ్యులకు 12,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్టుగా అందరికీ సమ్మయ్య సుపరిచితులని, అందరితో కలివిడిగా ఉంటూ మంచి పేరు సంపాదించిన సమ్మయ మృతి చెందడం బాధాకరమని కొనియాడారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అల్లం నారాయణ, మారుతి సాగర్ లు స్పందించి సమ్మయ్య కుటుంబానికి అండగా ఉండాలని ప్రభుత్వం పరంగా అందాల్సిన సహాయాన్ని సకాలంలో అందించే విధంగా కృషి చేయాలని జిల్లా నాయకత్వాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నాయకులు వెంకటకృష్ణ, సాయి, రవీందర్, లక్ష్మణ్, డెస్క్ జర్నలిస్టులు ప్రసాద్, శివ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయంపై ధిక్కార స్వరం-నేడు ప్రజాకవి కాళోజీ జయంతి

**-ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక' అనే కాళోజి మాట అక్షర సత్యం**

**-రామకృష్ణ- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,ముదిగొండ**

**అక్షర విజేత ముదిగొండ :-**ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తే అవతలోనికి తెలుస్తదా అని ముందర్నే మనమనుకునుడు, మనను మనం తక్కువ చేసుకున్నట్లె. ఈ బానిస భావన పోవాలె. నే నెన్నో సార్లు చెప్పిన. భాష రెండు తీర్లు - ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకు బడుల భాష. పలుకు బడుల భాషగావాలె అని కాళోజీ అంటారు.కాళోజీ కర్ణాటకరాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని రట్టిహళ్లి గ్రామంలో రమాబాయమ్మ, తండ్రి కాళోజీ రంగారావు దంపతులకు జన్మించారు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచారు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించారు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో రూపుకడతాయి. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది.తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింపజేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945లో పరిషత్తుద్వితీయమహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్యసాహసాలను అతను అభిమానులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించి నందుకు అతనికి నగర బహిష్కరణశిక్ష విధించారు. స్వరాజ్య




సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వవిద్యాల యంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర అనన్యం. 1953లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షు డుగా ఎన్నికయ్యారు. 1958లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమం డలికిఎన్నిక య్యారు .అణాకథలు, నాభారతదేశయాత్ర,పార్థివ వ్యయము ,కాళోజి కథలు, నాగొడవ, జీవనగీత, తుదివిజయం మనది,తెలంగాణ ఉద్యమ కవితలు, ఇదీ నా గొడవ వంటి రచనలు చేశారు. తెలంగాణలోని ప్రతి గ్రామ ంలో ఒక గ్రంథా లయం ఉండాలన్నది కాళోజీఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25సంవత్సరాల వయసులోజైలు శిక్షఅనుభవించారు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీఅనుబంధం విడదీయ రానిది. 1940లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది.కాళోజీ 2002 నవంబర్ 13న తుదిశ్వాస విడిచారు.కాళోజీ పుట్టినరోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వంప్రక టించింది. తెలంగాణలో భాషా, సాహిత్యరంగంలో విశేష కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నుండి రాష్ట్రస్థాయి కాళోజీ సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేస్తారు.'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి-అన్యాయం అంతరిస్తే నా గొడవకుముక్తిప్రాప్తి. అన్యాయాన్నె దిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు.

# సొంత ఖర్చులతో సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టిన సొసైటీ చైర్మన్ తుపాకులు

**-5 సంవత్సరాల వరద సమస్యకు పరిష్కారం**

**-సొసైటీ చైర్మన్ ఎలగొండ కు జేజేలు పలుకుతున్న డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు**

**అక్షర విజేత ముదిగొండ :-** మండల పరిధిలోని వనంవారి కిష్టాపురం గ్రామంలో గత 5 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ వాసులు ఎదుర్కొంటున్న వరద సమస్యకి పరిష్కారం నోచుకుంది ఎన్నో సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు వరదలకు గురవుతూ ఆ కాలనీ వాసులకి ఆర్థికంగా ఆస్తి నష్టం వాటిల్లుతుంది దీనికి ప్రధాన సమస్య బస్టాండ్ సెంటర్ నుంచి డబుల్ బెడ్ రూమ్ కాలనీ దిగువ భాగాన ఉండడం వల్ల వచ్చే వరద నీరు మొత్తం డబుల్ బెడ్ రూమ్ కాలనీ కి చేరడంతో భారీ వర్షాలతో వరద పోటెత్తడంతో ఇళ్లు మునుగుతూ నానా ఇబ్బందులకు గురవుతున్నారు.. ఎన్నో సంవత్సరాలుగా ఈ సమస్యకు పరిష్కారం దొరకకపోవడంతో వాస్తవ పరిస్థితులను గమనించి ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు



తానే స్వయంగా దగ్గర ఉండి మరీ ముదిగొండ మండల సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి తన సొంత ఖర్చులు సుమారు లక్ష యాభై వేల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి శాశ్వత పరిష్కారంగా సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారు.. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన తుపాకులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వనంవారి కిష్టాపురం డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు.. ఈ కార్యక్రమంలో ముత్తారం ఎంపీటీసీ దమ్మలపాటి సరస్వతి,తీగల దేవేంద్రం, పనితి పుల్లయ్య,ప్రవీణ్, కర్లపూడి రంగ,గ్రామ పంచాయతీ సెక్రటరీ దామోదర్, నాగులు, గోదా నరేందర్ తదితరులు ఉన్నారు.

# ఖమ్మం వరద బాధితులకు జీసస్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ (జెసిజిఎం)ట్రస్ట్ చేయూత

**-ట్రస్ట్ ఫౌండర్ బొల్లెపోగుఅప్పారావు**

అక్షర విజేత ఖమ్మం : తెలంగాణ రాష్ట్రంలో గత 15 రోజుల నుండి తుఫాను తాకిడికి రాష్ట్రం అతలాకుతలమవ్వుతున్న సంగతి తెలిసిందే.ఈ సమయంలో ఖమ్మం మున్నేరు వరద పరివాహక ప్రాంతాల్లో మున్నేరు వరద తాకిడికి ఖమ్మం అతలాకుతులమైపోయింది.ఆ వరదకి ఇండ్లే కాదు, ఇండ్లలో ఉన్న సామాన్లు ఫ్రిజ్లు, కూలర్లు, కట్టు బట్టలు, వండుకునే గిన్నెలు తో సహా వరదలో కొట్టుకొని పోయి నిస్సహాయులుగా మిగిలిపోయారు. వరద పరివాహక ప్రాంతాల



ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించారు.ఈ సమయంలో ఎవరైనా సహాయం చేస్తారని వరద బాధితులు ఎదురుచూస్తూ ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మేము సైతం ఉన్నామని 'జీసస్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ %ు% ట్రస్ట్ (జెసిజిఎం) ట్రస్ట్' ఫౌండర్:బొల్లెపోగు అప్పారావు %ు% మణి లు వరద బాధితులకు తమ వంతు కర్తవ్యం గా కొంత చేయూతనిచ్చి బట్టలు పంపిణీ చేశారు.

# ఆ పన్నులకు నవతరం గ్రూప్ ఆపన్న హస్తం



**అక్షర విజేత ఎర్రుపాలెం:**ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ఆ దిశగా అడుగులు వేస్తున్న నవతరం గ్రూప్ సభ్యులు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అట్టి కుటుంబాలకు హితోతికంగా తమ వంతు సాయం అందించాలని భావించి మండలంలో వివిధ గ్రామాలలో నవతరం గ్రూప్ గౌరవ అధ్యక్షులు దోమందుల సామేలు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యచరణకు ఉపక్రమించారు. సోమవారం ఎర్రుపాలెం మండల పరిధిలోని పలు గ్రామాలైన వెంకటాపురం, నారాయణపురం,రాజుపాలెం తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి నిరాశ్రయులైన కుటుంబాలను పరామర్శించి బియ్యం, కూరగాయలు నిత్యవసర సరుకులు బాధిత కుటుంబాలకి అందజేశారు. అనంతరం నవతరం గ్రూప్ అధ్యక్షులు కోటా లోకేష్ మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో వరద బీభత్సానికి పలు కుటుంబాలు దీనవస్థలో ఉన్నాయని పార్టీలకతీతంగా అందరు ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో ఆదుకోవాలని, మరి ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎర్రుపాలెం మండలం పై ప్రత్యేక శ్రద్ధ వహించి ముంపునకుగురైన పంటలను, భారీ వర్షాల బాధితుల స్థితిగతులను పరిశీలించి తగిన సాయం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి మేకల రమేష్ ,గ్రూప్ సభ్యులు వెంకటాపురం గ్రామ సర్పంచ్ కుంపటిరమేష్,కుంపటిశ్రీనివాసరావు,కొర్లపాటి వెంకటేశ్వరరావు,కొరకొప్పుల వెంకయ్య, కుంపటి ఏసు పాదం, కాటూరి మరియదాసు, కుంపటి సురేఖ, కుంపటి బూదిమ్మ,మరియమ్మ, ఉప్పెల్లి భారతి,కొరకుప్పుల వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**నంబూరి రామలింగేశ్వర రావు**

అక్షర విజేత తల్లాడ:భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో సోమవారం



అన్నారుగూడెం గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్రాలను భాజాపా నాయకులు ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు మండల నాయకులతో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత 20 రోజుల నుంచి కురుస్తున్నటువంటి అకాల వర్షాల వల్ల పంట పొలాలు పూర్తిగా దెబ్బ తిన్నాయని అన్నారు .అసలే రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఉందన్నారు రైతులు రాను రాను వ్యవసాయానికి దూరమవుతున్నారని అన్నారు రైతుల పరిస్థితి ఈ విధంగా ఉంటే ప్రకృతి కూడా కన్నెర్ర చేసి రైతులను నష్టపరచిందన్నారు.కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు రైతులకు న్యాయం జరిగే వరకూ భాజపా రైతుల తరఫునుండి పోరాటం చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు,మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, ఉపాధ్యక్షులు సంగీతం సాయి చందు,కార్యదర్శి రాయల రమేష్, యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, నాయకులు వేముల వెంకటరామయ్య,రైతులు బీరెల్లి సామేలు,మల్లెడి రామారావు,కిలారు వెంకటేశ్వర్లు గొడ్ల కిసింది యాకోబు వెంకటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి బత్తుల



**అక్షర విజేత బూర్గంపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల సిడిపిఎం పార్టీ కార్యదర్శి బత్తుల వెంకట ేశ్వర్లు. మాట్లాడుతూ, వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు ఓర్రెలు పొంగిపొర్లు తున్నాయి. కిన్నెరసాని ప్రాజెక్టు గేట్లు ఎత్తేస్తున్నారు కిన్నెరసాని పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పశువుల కాపర్లు గొర్రె మేకలు కాపర్లు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది అని అన్నారు. అడవిలోకి వెళ్ళిన వారు వాగులు ఓర్రెలు దాటొద్దు చీకటిబడ్డదాకా అడవిలో ఉండొద్దుపశువు కాపర్లు గొర్రెల మేకలు కాపర్లు సాయంత్రం మూడు గంటలకే ఇంటికి చేరే విధంగా ఉండాలని ప్రజల్ని కోరుతున్నామని అన్నారు,

## ఘనంగా ప్రజా కవి కాళోజీ నారాయణరావు 110వ జయంతి వేడుకలు



**అక్షర విజేత పాల్వంచ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని బీ.సి.యం. రోడ్ నందు గాల ఎస్సి – బాయ్స్ హాస్టల్ నందు కాళోజీ నారాయణరావు. చిత్రపటానికి పూల మాలలు వేసివాళ్ళ నడిపించిన.కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తన యావజ్జీవితాన్ని తెలంగాణకు అంకితంచేసిన ప్రచాకవి కాళోజీ అని తెల్లని కాగితంపై నల్లని అక్షర సేద్యం చేస్తూ అన్యభాషలు గాల్లో కొట్టుకు పోకుండా తెలుగు భాష గొప్పతనం తెలియజేస్తూ. పుటుక నిది చావు నిది బ్రతుకంత దేశనిది అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి కాళోజీ నిజాం నిరంకుశ పాలనపై సిరా చుక్కలతో నిప్పు కనిక లాంటి రచనలు రాస్తూ యువకులను తెలంగాణ ప్రత్యక్ష ఉద్యమము వైపు నడిపించిన ప్రజా కవి కాళోజి ఆంధ్ర పాలకూల వివక్ష వల్ల ఆగమవుతున్న తెలంగాణ కోసం మళ్లీ తన కలంతో నిప్పు రవ్వ లాంటి కవితలను రాసి లక్షల మెదళ్లను కదిలిస్తు ప్రత్యేక తెలంగాణ పై తన గళాన్ని తెలంగాణ ప్రజలకు వినిపిస్తూ ఉద్యమ బాట పట్టాడు కాళోజీ అందరి బాధ చూసుకుంటూ ఇదే నా గొడవ అంటూ కడవరకు సమర గీతికను పూరిస్తూ తన అక్షర గలముతో కవితలు రాస్తూ ఉవ్వెత్తున ఎగిసిపడ్డ నిప్పు కానికల్లగా రచనలకు అందించిన విశ్వ మానవ విశాల హృదయుడు కాళోజీ నారాయణరావుకి కేంద్ర ప్రభుత్వం వారు వెంటనే భారతదేశ అత్యున్నత పురస్కారం అయినటువంటి భారతరత్న అవార్డు ఇవ్వాలని. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వారు కాళోజీ నారాయణరావుకి. భారతరత్న అవార్డు ఇవ్వాలని. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తరుపున సిఫారస్సు లేఖను భారత ప్రభుత్వనికి సిఫారసు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తేల్లూరి వెంకన్న రాము నవీన్ కుమార్ సతీష్ కుమార్ ప్రవీణ్, వీరభద్ర కిరణ్ కుమార్ అన్వేష్కుమార్, నాగేశ్వరావు నారాయణ తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా డాక్టర్ నాదెండ్ల కిషోర్‌కు ప్రథమ వర్ధంతి

### నివాళులర్పించిన స్నేహితులు,అభిమానులు



**అక్షర విజేత బోనకల్ :** బోనకల్ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నాదెండ్ల కిషోర్ కుమార్ ప్రథమ వర్ధంతి సోమవారం బోనకల్ గ్రామంలోని వారి స్వగృహంలో స్నేహితులు, అభిమా నులు ఘనంగా నిర్వహించారు.వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా తెల్లాకుల శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ లు మాట్లాడుతూ వైద్యుడిగా బోనకల్ ప్రజలకు కిషోర్ కుమార్ చేసిన సేవలను కొనియాడారు. పేదవారికి అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించి ప్రజల మనసుల్లో నిలిచారని కొనియాడారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా హైదరాబాదులో స్థిరపడిన తర్వాత కూడా బోనకల్ గ్రామానికి తమ సేవలను అందించటానికి ప్రతినెల వారి సతీమణి నాదెండ్ల అరుణకుమారి పేరుతో వైద్య శిబిరాన్ని నిర్వహించి ప్రతినెల సుమారు 200 మంది రోగులకు ఉచితంగా వైద్యంతో పాటు మందులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించే వారిని, అలాంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం చాలా విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు పంతు, బంధం శ్రీనివాస్, డాక్టర్ గోపి, ఉప్పర శ్రీను, ఆవునూరి వీరయ్య, రంగ జనార్ధన్, వజ్రాల సత్యనారాయణ, మణిరాజు, వరికల్లు శివ, దొప్పసంజీవులు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, నేరడ పున్నయ్య, భాష, బంటు ఝాన్సీ, బొబ్బిళ్ళ యశోద, బంటు మంగమ్మ, పమ్మి నాగమణి తదితరులు నివాళులర్పించారు.

## అయిజ మండల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో

# నీళ్లు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలు

### పట్టించుకోని జిల్లా అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం

**అక్షర విజేత అయిజ:**అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం లో అయిజ కేజీబీవీ విద్యాలయంను సందర్శించి సమస్యలను తెలుసుకున్న బీఆర్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యవిద్యార్థులకు నీటి వసతులను కల్పించలేని పరిస్థితిలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం చాలా దురదృష్టకరం దుర్మార్గం బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకునే విద్య పైన చిన్న చూపు చూస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహించడం దురదృష్టకరం ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ ఐదు రోజుల నుంచి నీళ్లు లేక విద్యార్థులు బట్టలు ఉతుకోవడానికి కూడా లేక తీవ్రమైన ఇబ్బందికి గురవుతున్నారు అదేవిధంగా బాత్రూంలో ఉన్న ట్యాప్ లలో నీళ్ళు రావడం లేదని మరియు బకెట్లలో నీళ్లు తీసుకొని పోవాలని విద్యార్థులు వాపోతున్నారు పట్టించుకోని రేవంత్ రెడ్డి సర్కార్ మరియు జిల్లా అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గం,విద్యపైన ఇప్పుడున్న కాంగ్రెస్ రాష్ట్ర



ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించడం దురదృష్టకరం జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు నీటి వసతి కల్పించాలి మరియు అదే విధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎం పి హెచ్ డబ్ల్యు లో ఒక్క ఫ్యాకల్టీ ఉండడం వల్ల మిగతా సబ్జెక్టులకు చాలా ఇబ్బంది కరంగా ఉంది వాళ్ళకి విద్య అందడం లేదు అదేవిధంగా సిఇసి గ్రూపులో కూడా ఇద్దరే ఫ్యాకల్టీ ఉన్నారు తక్షణమే తాత్కాలిక ఫ్యాకల్టీ ని నియమించాలి.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులు రాజు,మత్తాలి తదితరులు ఉన్నారు...

# పరిసరాల పరిశుభ్రత మనందరి భాధ్యత ఎమ్మెల్యే జారె

### వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**అక్షర విజేత చంద్రుగొండ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణనేరుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. గ్రామంలో గ్రామ పంచాయతీలో ప్రతిగ్రామాన్ని సందర్శించి గ్రామస్తులందరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు.ముఖ్యంగా తుఫాన్ ప్రభావంతో వర్షాల వలన లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వఉండి ఇబ్బంది ఉందని గమనించి నీరు నిల్వలేకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను, పరిసరాలను పరిశు భ్రతగా ఉంచుకొని దోమల బారిన పడకుండా జాగ్రత్తపడాలని స్థానిక నాయకులకు సూచించారు.అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం తప్పకుండా సహకారం అందిస్తానని వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల గుండెలో చిరస్మనీయుడు కాళోజి

## చిన్నంబావి మండల ఎమ్మార్వో ఇక్బాల్



**అక్షర విజేత చిన్నంబావి :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి ఇబ్బందితో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించిన చిన్నంబావి మండల ఎమ్మార్వో ఇక్బాల్. ఎమ్మార్వో ఇక్బాల్ మాట్లాడుతూ రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కాళోజీ రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన కాళోజి చిరస్మరణీయులని అన్నారు. కాళోజి రచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయని అన్నారు. శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భాషా సాస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని, మహనీయులు శ్రీకాళోజీనారాయణ రావు జ్ఞాపకంగా వారి జయంతిని భాషా సాస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం వారికి సముచిత స్థానంకల్పించడం జరిగిందని ఎమ్మార్వో ఇక్బాల్ తెలిపారు. అక్షరం ద్వారా లక్షల మందిని కదిలింప చేయవచ్చనే ఆయన ఆలోచనను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. చిన్నంబావి మండల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జీవిత చరిత్రను ప్రతి ఒక్కరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అదేవిధంగా కాళోజి నువ్వు జాడలు నడవవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ తొలి పొద్దు కాళోజి పద్మ విభూషణ్ పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఉద్యమంతో జీవించిన ప్రజాకవి కాళోజి నారాయణరావు అని అన్నారు. సమాజానికి సంబంధించిన ఏ సమస్యకైనా స్పందించి సగటు మనిషితరఫున నిలబడి నేనున్నానని ధైర్యం చెప్పిన ఒక ఆత్మవిశ్వాసం, ఒక ఆత్మగౌరవం ఏ ఆలోచనధోరణికి చెందినమనిషైనా గౌరవించిన ఆరుద్కెన వ్యక్తి శ్రీకాళోజీ నారాయణరావు అని అచ్చమైన మనిషికి నిర్వచనం కాళోజీ నారాయణరావు అని అన్నారు. వారి కవితలు సగటు మనిషిని అన్యాయంపై పోరాడేలా చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల ఎమ్మార్వో ఇక్బాల్, మరియు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌కు వంట సామాగ్రి వితరణ చేసిన మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్

**అక్షర విజేత చిన్నంబావి :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని చిన్నంబావి రత్నగిరి కాలనీలో అంగన్వాడి టీచర్ మంజుల పిలుపు మేరకు అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లలకు వంట వంట చేయడానికి సామాగ్రి లేదు అని చెప్పగా వెంటనే స్పందించి వంట సామాగ్రి నీ ఇప్పించాడం జరిగింది.



కాలనీ ప్రజల అభిప్రాయం మేరకు వారికీ ఉన్న ఇబ్బందులు గుర్తించి వర్షాకాల ప్రభావం వల్ల కాలనీలో వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్న సందర్భమును గుర్తించి, తన సొంత ఖర్చులతో వీధిలైట్లు అమర్చటం జరిగింది. అని మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్‌కి సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మునిస్వామి, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బట్టి ఆదేశాలతో విద్యుత్ సమస్య పరిష్కారం

**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఆదివారం మండల పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు మండలంలోని విద్యుత్ సమస్యను ఆయన దృష్టికి తెచ్చారు. మామునూరు విద్యుత్ సభ స్టేషన్ నుంచి అయ్యవారిగూడెం విద్యుత్ సప్లై ని మార్పు చేసి కొత్తగా భీమవరం లైన్ ఏర్పాటు చేయాలని మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మంత్రికి విన్నవించారు. వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారి చెంతనే ఉన్న విద్యుత్ శాఖ ఏడి అనురాధ, ఏఈ శ్రీనివాసరావు కు ఆదేశాలు జారీ చేశారు. తక్షణ చర్యలు భాగంగా ఖమ్మం జిల్లా విద్యుత్ అధికారి ఎస్ ఈ, దగ్గరుండి పని అయ్యేవరకు అక్కడే ఉండి కొత్త లైన్లు ఆగ మేఘాల మీద సోమవారం ఏర్పాటు చేశారు. బట్టి ఆదేశించటమే తరువాయిగా పోటాహుటిన చర్యలు చేపట్టి అది



కొద్ది సమయంలోనే పనిని పూర్తి చేశారు. అందుకుగాను గ్రామ ప్రజలు బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అనుమోలు వెంకట కృష్ణారావు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

**బెజ్జంకి సెప్టెంబర్ 9:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తలారివానిపల్లి గ్రామ శివారులో అక్రమంగా తలారివానిపల్లి గ్రామానికి చెందిన సురేష్ ఇంట్లో సుమారు 100 క్వింటాళ్ల పిడిఎస్ రేషన్ బియ్యన్ని నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి సిద్దిపేట టాస్కోర్స్ పోలీసులు,బెజ్జంకి పోలీసులు వెళ్లి అక్రమంగా నిల్వవుంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని,సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించామని తెలిపారు.బెజ్జంకి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా టాస్కోర్స్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా రేషన్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా,చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట టాస్క్ ఫోర్స్, బెజ్జంకి పోలీసులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా పక్కీరయ్య యాదవ్



**అక్షర విజేత చిన్నంబావి:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామానికి ఫకీరయ్య యాదవ్ కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు. చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన పకీరయ్య యాదవ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు. గత 12 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో, రెండేళ్లుగా మోడల్ స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ విధుల్లో ఉన్న తనకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం తో ఆనందం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న తన స్వంతం ఊరు లక్ష్మీపల్లి గ్రామానికి గుర్తింపు తీసుకురావాలనే తన కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన వివేకానంద హై స్కూల్ విద్యార్థి



**అక్షర విజేత చిన్నంబావి:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని మండల కేంద్రంలో ప్రవేట్ స్కూల్ విద్యార్థులు క్రీడారంగంలో, విద్యారంగంలో ప్రతిభ కనబరుస్తున్న వివేకానంద స్కూల్ విద్యార్థులు. ఈ సందర్భంగా స్కూల్, ప్రిన్సిపాల్ మరియు టీచర్స్ మాట్లాడుతూ హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో 14,15 తేదీల్లో జరిగే అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టును ఆదివారం జడ్చర్ల మండలం కొడంగల్ జడ్.పి.హెచ్.ఎస్ మైదానంలో ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లా నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొనగా, వారిలో మన వనపర్తి జిల్లాకు చెందిన ( చిన్నంబావి మండలానికి) చెందిన వివేకానంద హై స్కూల్ విద్యార్థి ఇర్ఫాన్ అలీకీ ఎంపిక అయినట్లు బోర్డు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వారు పి ఈ టి ఉమా శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ టీ.లింగస్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద స్కూల్లో విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ మరియు టీచర్లు సంతోషం వ్యక్తం చేశారు.

## మరికల్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**అక్షర విజేత/మరికల్:** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో వెలసిన మరికల్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరికల్ ఎస్సై మురళి హాజరై ప్రారంభించారు. అంతకుముందు వినాయకుడికి అన్నదాత రమేష్ జ్యూవెలర్స్ రమేష్ చౌదరి కుటుంబ సమేతంగా వినాయకుడికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల రాజేష్ యాదవ్, కాంచరి హరీష్, పేరి రామకృష్ణ రెడ్డి, గొల్ల రవి ప్రకాష్, రఘు, సూరిటీ వెంకటేష్, కుర్వ మల్లేష్, డాక్టర్ మల్లేష్, పేరి ప్రవీణ్ రెడ్డి, వతంగి యువరాజ్ గౌడ్, నెల్లికొండి గంగిరెడ్డి, నరేష్, విష్ణు చారి, మాధవ రెడ్డి, జగదీశ్, గొల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంట్లో విద్యుత్ వెలుగులు..!

**తక్కువ ధరకే విద్యుత్ మీటరు**

**నిరుపేదలకు సువర్ణావకాశం**

**గృహజ్యోతి ఫలాలు అందించేందుకు కసరత్తు**

**బీపీఎల్ కుటుంబాలకు ఇచ్చేలా కార్యాచరణ**

**దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లోనే మీటరు ఏర్పాటు**

**ఈ నెల 15 వరకు దరఖాస్తులకు అవకాశం**

**జఫర్‌గఢ్, సెప్టెంబరు 5:** విద్యుత్ మీటర్లు లేని నిరుపేదలకు విద్యుత్ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) సువర్ణ అవకాశం కల్పిస్తోంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు జీఎస్‌టీతో కలిపి రూ.937లకే గృహాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఈనెల 1వ తేదీ నుంచి విద్యుత్ సిబ్బంది గ్రామాల్లో తిరిగి ఇళ్లకు మీటరు లేని నిరుపేదలను గుర్తించి దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. తద్వారా వారి నుంచి దరఖాస్తులు, మీటరు రుసుము తీసుకుని రసీదులు ఇవ్వడంతో పాటు రెండు రోజుల్లో వారి ఇంట్లో మీటరు బిగించేందుకు కార్యాచరణ చేపట్టారు. గతంలో ఇళ్ల విద్యుత్ కనెక్షన్ కోసం మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని, కరెంటు లోడ్ ఆధారంగా రూ.వేలు చెల్లించాల్సి వచ్చేది. అయితే పేదలకు తాజాగా విద్యుత్ శాఖ అతి తక్కువ ధరకే మీటరు పొందడం సులభతరం చేసింది. 250 నుంచి 500 వాట్ల విద్యుత్ వినియోగించే పేద కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్ కోసం సిబ్బందికి డబ్బులు చెల్లిస్తే చాలు నేరుగా రశీదులు ఇచ్చే ఏర్పాట్లు చేసింది. విద్యుత్ మీటర్లు లేని వినియోగదారు లు ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసు కోవాలని అధికా రులు కోరుతున్నారు.

**నిరుపేద కుటుంబాలకు అవకాశం...**

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలకు విద్యుత్ సంస్థ ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. అయితే 250 నుంచి 500 వాట్ల విద్యు త్‌ను వినియోగించుకునే వారికి ఈ అవకాశం కల్పిస్తు న్నారు. విద్యుత్ లోడ్ ఆధారంగా దరఖాస్తు ఫీజులు, చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. 500 వాట్స్ వరకు విద్యుత్ వినియో గించుకునేవారు దరఖాస్తు ఫీజు రూ.25లతో పాటు (అదనంగా 18 శాతం జీఎస్‌టీ (రూ.4.50లు)), డెవలప్‌మెంట్ చార్జీ రూ.600లతో పాటు (అదనంగా 18శాతం జీఎస్‌టీ (రూ108లు)), సెక్యూరిటీ డిపాజిట్ రూ.200లు చొప్పున మొత్తం రూ.937-50లు చెల్లించాల్సి ఉంటుంది. 250 వాట్ల విద్యుత్ వాడకందారులు అప్లికేషన్ రుసుము రూ.25లతో పాటు (అదనంగా 18 శాతం జీఎస్‌టీ రూ.4.50లు), డెవలప్‌మెంట్ చార్జీ రూ.600లతోపాటు (అదనంగా 18శాతం జీఎస్‌టీ (రూ108లు), సెక్యూరిటీ డిపాజిట్ రూ.80లు కలిపి మొత్తం రూ.817-50లు చెల్లించాల్సిఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**గృహజ్యోతి ఫలాలు అందించేందుకు..**

పల్లెలు, గ్రామాలు, కాలనీలు, తండాల్లో చాలా మంది పేదలు విద్యుత్ మీటర్లు లేకుండానే కరెంటును వినియోగించుకుంటున్నారు. వీరు అధికా రికంగా విద్యుత్ కనెక్షన్, మీటరుకు డబ్బులు చెల్లించే స్తోమత లేకపోవ డంతో ప్రభుత్వం 200 యూనిట్ల లోపు విద్యుత్‌ను ఉచితంగా అందించే గృహజ్యోతి పథకానికి దూరమయ్యారు. ఇలాంటి పేద కుటుంబాలకు తక్కువ ధరకే విద్యుత్ కనెక్షన్, మీటర్లు అందించేందుకు చర్యలు చేపట్టారు. అలాగే ఈనెల 17 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ మీటర్లు లేని పేద కుటుంబాల వారు గృహావసరాల కోసం దరఖాస్తు చేసుకుంటే అధికారులు ఈ నెల 15వరకు విద్యుత్ మీటర్లను అందజేయనున్నారు. తద్వారా వారు ప్రజా పాలనలో జీరో బిల్లు కోసం దరఖాస్తు చేసుకోవడం ద్వారా గృహజ్యోతి పథకం పొందే అవకాశం ఉంది. అదే నెల నుంచి వారికి సున్నా బిల్లు రానుంది.

**15 వరకు దరఖాస్తుకు అవకాశం..**

విద్యుత్ సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ మీటర్లు లేని గృహాలను గుర్తిస్తారు. గృహాలకు విద్యుత్ మీటర్లు లేని నిరుపేద కుటుంబాల వారు ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి. విద్యుత్ కేంద్రాలు, స్థానిక ఉప కేంద్రాల్లో గాని విద్యుత్ సిబ్బందికి దరఖాస్తు ఫారాలు అందించి విద్యుత్ వాట్స్ వినియోగం ప్రకారం డబ్బులు చెల్లిస్తే రశీదు ఇస్తారు.

# ఘనంగా ప్రజాకవి కాలోజి నారాయణరావు 110 వ జయంతి వేడుకలు

**చారకొండ బాబు (ఎన్జీవో)**



**అక్షర విజేత చిన్నంబావి :** వనపర్తి జిల్లా చిన్నబావి మండల కేంద్రంలో కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించిన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ చారకొండ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన యావత్ జీవితాన్ని తెలంగాణకు అంకితంచేసిన ప్రచాకవి కాళోజీ అని తెల్లని కాగితంపై నల్లని అక్షర సేద్యం చేస్తూ అన్యభాషలు గాల్లో కొట్టుకు పోకుండా తెలుగు భాష గొప్పతనం తెలియజేస్తూ, పుటుక నిది చావు నిది బ్రతుకంత దేశానిది అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి కాళోజీ, నిజాం నిరంకుశ పాలనపై సిరా చుక్కలతో నిప్పు కనిక లాంటి రచనలు రాస్తూ యువకులను తెలంగాణ ప్రత్యేక్ష ఉద్యమము వైపు నడిపించిన ప్రజా కవి కాళోజీ, ఆంధ్ర పాలకుల వివక్ష వల్ల ఆగమవుతున్న తెలంగాణ కోసం మళ్లీ తన కలంతో నిప్పు రవ్వ లాంటి కవితలను రాసి లక్షల మెదళ్లను కదిలిస్తు ప్రత్యేక తెలంగాణ పై తన గళాన్ని తెలంగాణ ప్రజలకు వినిపిస్తూ ఉద్యమ బాట పట్టాడు. కాళోజీ అందరి బాధ చూసుకుంటూ ఇదే నా గొడవ అంటూ కడవరకు సమర గీతికను పూరిస్తూ తన అక్షర గలముతో కవితలు రాస్తూ ఉవ్వెత్తున ఎగిసిపడ్డ నిప్పు కానికల్లగా రచనలకు అందించిన విశ్వ మానవ విశాల హృదయుడు కాళోజీ నారాయణరావుకి కేంద్ర ప్రభుత్వం వారు వెంటనే భారతదేశ అత్యున్నత పురస్కారం అయినటువంటి భారతరత్న అవార్డు ఇవ్వాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వారు కాళోజీ నారాయణరావు కి భారతరత్న అవార్డు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తరుపున సిఫారస్సు లేఖను భారత ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ చారకొండ బాబు అన్నారు.

# అయిజ మున్సిపాలిటీ అక్రమ కూల్చివేతలపై వ్యాపారుల ఆగ్రహం




**అక్షర విజేత అయిజ:** అలంపూర్ నియోజకవర్గంలో జోగులాంబ గద్వాల జిల్లా ముందస్తు చర్యలు లేకపోవడంతో వివాదం అయిజ పట్టణంలో మున్సిపల్ అధికారులు చేపట్టిన అక్రమ కూల్చివేతలపై వ్యాపారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిపై ఉన్న తాత్కాలిక నిర్మాణాలను తొలగించే క్రమంలో మున్సిపాలిటీ అధికారులు తొందరపాటు చర్యలకు పాల్పడ్డారని,ముందస్తు చర్యలు జరపకపోవడంతోనే ఈ వివాదం తలెత్తిందని వ్యాపారులు ఆరోపిస్తున్నారు నాలుగు రోజులుగా కొత్త బస్టాండ్ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు హడావిడి చేస్తూ,మెయిన్ రోడ్డుపై ఉన్న చిరు వ్యాపారుల తోపుడు బండ్లను, కూరగాయల బండ్లను తొలగిస్తున్నారు.అయితే,ఈ కూల్చివేతలకు ముందు పాలకవర్గ సభ్యులు చొరవ తీసుకొని,పట్టణ వ్యాపార సంస్థలు,ఇతర ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు,స్వచ్ఛంద సంస్థలతో చర్చించి ఏకాభిప్రాయంతో ఈ కార్యక్రమం చేపట్టింటే బాగుండేదని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు పెద్దవాగు నుంచి చౌరస్తా వరకు రోడ్డు డివైడర్ ఏర్పాటు చేయడం వల్ల డివైడర్ నుంచి షాపుల మధ్యలో ఉండే ఖాళీ జాగాల్లో వ్యాపారాలు చేసుకునే వారిని 45 అడుగుల దూరంలో ఉండేలా చర్యలు తీసుకున్నారు.దీంతో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయింది.అయితే,పెద్ద వాగు నుండి గద్వాల్ రోడ్డు,కర్నూల్ రోడ్డు, రాయచూరు రోడ్డులపై డివైడర్, డ్రైనేజీ వ్యవస్థ లేకపోయినా 50 అడుగుల వరకు ఉన్న తాత్కాలిక నిర్మాణాలను ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేయడంపై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మున్సిపాలిటీ అధికారులు 50 అడుగుల వరకు కాకుండా 45 అడుగుల వరకు మాత్రమే తొలగించాలని, డ్రైనేజీ నిర్మించే రోజు తాము స్వచ్ఛం దంగా 50 అడుగుల వరకు కట్టడాలను తొలగించుకు ంటామని పాత ఊరు ప్రధాన రహదారిపై ఉన్న వ్యాపారులు మున్సిపల్ అధికారులను కోరారు.దీనికి మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,అధికారులు సూత్రప్రాయంగా అంగీకరిం చడంతో వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే,రోడ్డు వెడల్పు పనులు జరిగే చోట ముందస్తు నోటీసులు ఇవ్వాలని,చిరు వ్యాపారస్తుల జీవితాలను దెబ్బతీ యకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అధికారులు పౌరులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,చిరు వ్యాపారులను పట్టించుకోకుండా వదిలివేయకుండా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. నష్టపోయిన వారికి సరైన సహాయం అందించాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ చిరు వ్యాపారులు, యజమానులు, ముఖ్యులు అధికారులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు..

# తెలంగాణకు నిధుల కేటాయింపులో వివక్ష

**నిధుల విభజనలో కొలమానాలు మారాలి**

**16వ ఆర్థిక సంఘం ముందు హరీష్ రావు వాదనలు**

**హైదరాబాద్,సెప్టెంబర్9:** అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు అన్యాయం జరుగు తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని 16వ ఆర్థిక సంఘానికి సూచించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం సోమవారం ప్రజాభవన్‌లో పలు రాజకీయ పార్టీలు, స్థానిక సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్‌ఎస్ పార్టీ తరపున హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కేపీ వివేకానంద హాజరయ్యారు. తొలి రోజు 16వ ఆర్థిక సంఘం ముగిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.16వ ఆర్థిక సంఘానికి బీఆర్‌ఎస్ తరపున పలు ప్రతిపాదనలు చేసినట్లు హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని సూచించామని అన్నారు. బాగున్న రాష్ట్రానికి తక్కువ నిధులు వచ్చేలా ప్రస్తుత విధానం ఉంది. మంచి పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. బాగా పని చేస్తున్న రాష్ట్రాన్ని ప్రోత్సహించే విధానాలు ఉండాలి. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవు. పట్టణీకరణ పెరుగుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు నష్టం జరుగుతోంది. తెలంగాణలో ఎత్తిపోతల పథకాలు మాత్రమే సాధ్యమవుతాయి. ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా నిధులు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవన్నారు. ఇంటింటికి నీరు కోసం కేంద్రం హర్ ఘర్ జల్ పథకాన్ని తీసుకొచ్చింది. కానీ, దాన్ని రాష్ట్రంలో మిషన్ భగీరథ రూపంలో గతంలోనే అమలు చేశాం. మిషన్ భగీరథ పథకానికి నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పినా నిధులు ఇవ్వలేదు.